ప్రజాశక్తి

ఆదివారం 28 ఏప్రిల్ 2024 1

అనంతపురం

శ్రీ సత్యసాయి

ఉపసంహరణలు నిల్

ప్రజాశక్తి-అనంతపురం

సార్వత్రిక ఎన్నికల్లో ఉపసంహరణల ప్రక్రియ మొదలైంది. మొదటి రోజు అనంతపురం, సత్యసాయి జిల్లాలో ఉపసంహరణలేవి జరగేదు. ఆదివారం ఉపసంహరణలు లేవు. సోమవారంతో ముగియనున్నాయి. అనంతపురం జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. 136 మంది అభ్యర్థులున్నారు. ఇందులో ఎవరూ ఊపసంహరణలు చేసుకోలేదు. 137 మంది అభ్యర్థులున్నారు. వీరిలో ఎవరూ ఉపసంహరణలు చేసుకోలేదు. ఇక మిగిలింది సోమవారం ఒక్క రోజే. ఆ రోజు ఎంత మంది చేసుకుంటున్నారన్నది చూడాల్సి ఉంది. ఆ రోజు కూడా ఉపసంహరణలు చేసుకోకపోతే... ఇక అభ్యర్థులు బరిలో ఉన్నట్టుగానే పరిగణిస్తారు.

విషాదం..!

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి

మృతి చెందిన విద్యార్థిని ఝూన్సీ (ఫైల్‌ఫొటో)

గురుకుల పాఠశాలకు సంబంధించి పరీక్ష రాసేందుకు వెళ్తున్న ఓ విద్యార్థిని రోడ్డు ప్రమాదంలో మరణించింది. తండ్రితో కలిసి ద్విచక్రవాహనంలో వెళ్తుండగా కుక్క అడ్డురావడంతో అదుపు తప్పి కింద పడ్డారు. ఈ ప్రమాదంలో నార్పల మండలం నడిమిదొడ్డి గ్రామానికి చెందిన నాగార్జున ఝూన్సీ(9) మరణించింది. ఉదయాన్నే సంతోషంగా పరీక్ష రాసేందుకు వెళ్లిన కూతురు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యవంతం అయ్యారు. ఈ ఘటనలో నడిందొడ్డి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

3లో..

తాడిపత్రి నుంచి మలివిడత ప్రచారం

- నేడు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి రాక
- సభ ఏర్పాట్లలో వైసిపి బిజీబిజీ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గం అంటేనే రాష్ట్రంలో ఒక హాట్ కేంద్రంగా ఉంది. రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ నియోజకవర్గం నుంచే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మలి విడత ప్రచారాన్ని ప్రారంభిస్తున్నారు. ఇప్పటికే బస్సు యాత్రను పూర్తి చేసుకున్న ఆయన ఇప్పుడు ఎన్నికల సభలకు సమయత్తమయ్యారు. తొలి సభ నేడు తాడిపత్రి నుంచి ప్రారంభం కానుంది. ప్రత్యేక హెలిక్యాప్టర్ నంచి ఆయన తాడిపత్రిలో పాల్గొన్న తరువాత వెంకటగిరి వెళ్తారు. ఈ సభను విజయవంతం చేయడానికి వైసిపి స్థానిక నాయకత్వం పూర్తి స్థాయిలో కసరత్తు చేస్తోంది.

తాడిపత్రి సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన కేతిరెడ్డి పెద్దారెడ్డి మరోసారి తాడిపత్రి అభ్యర్థిగా ఉన్న విషయం తెలిసిందే. వరుసగా రెండో విజయం కోసం ఆయన ప్రయత్నిస్తున్నారు. ఇదే సమయంలో తమ పూర్వ వైభవాన్ని నిలుపుకునేందుకు జెసి కుటుంబం పావులు కదుపుతోంది. అటు కేతిరెడ్డి, ఇటు జెసి కుటుంబాల మధ్య రాజకీయ వైరం పెద్దఎత్తునే ఉంది. నిరంతరం సవాళ్ల, ప్రతిసవాళ్ల విసురుకుంటూనే ఉంటారు. అప్పుడప్పుడు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిపైనా జెసి కుటుంబం విమర్శలు చేస్తూనే ఉంటుంది. ఇటువంటి చోట తొలి సభ జరుగుతుండటం ఆసక్తికరంగా, ఉత్కంఠ భరితంగనూ ఉంది. ఇప్పటికే జెసి.ప్రభాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల కోసమంటూ చెట్లు తొలగించారని మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరీ విమర్శలు చేశారు. దానికి పురపాలక సంఘం వాహనాన్నే వాడారని ఆరోపించారు. నేడు సభ జరుగుతున్న సమయంలో ఈ మీడియా సమావేశం మరింత వేడిని పెంచింది. వైసిపి నాయకులు వీటిని ఏ మాత్రం పట్టించుకోకుండా సభను విజయవంతం చేయడంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. భారీగా జనసమీకరణ చేపట్టి ఎన్నికల సమయంలో మరోమారు తమ బల ప్రదర్శన చేయాలని చూస్తున్నారు.

తాడిపత్రికి ఏమి హామీలిస్తారు ?

ఎన్నికల సమయంలో తాడిపత్రికి ప్రచారానికి వస్తున్న ముఖ్యమంత్రి వైవైఎస్.జగన్మోహనరెడ్డి తాడిపత్రికి ఏమి హామీలిస్తారనని ఆ నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇది వరకు ఇచ్చిన హామీలను గుర్తుకు చేసుకుంటున్నారు. ఇక్కడున్న నాపరాయి పరిశ్రమ పూర్తిగా దెబ్బతింది. దీనిపై ఆధారపడి కార్మికులు ఇతర ఉపాధి మార్గాల వైపు దృష్టి సారించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా ఉన్న గ్రానైట్ పరిశ్రమ కుదేలై కుంచించుకుపోతోంది. దీనికి ఊతమిస్తామని గతంలో చెప్పిన మాట ఏదీ నిలబడలేదు. ఇక తాడిపత్రి పట్టణంలో బీడీ కార్మికులు అధికంగానున్నారు. వీరి సమస్యలు ఎక్కడి వక్కడేనన్న చందంగా ఉన్నాయి. తాగునీటి ప్రాజెక్టు పూర్తవలేదు. అరొకర పనులతోనే నడుస్తోంది. ఇలానే సమస్యలున్నాయి. వీటికి కొత్తగా ఏదైనా హామీలను ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇస్తారా లేక రాజకీయపరమైన అంశాలకే పరిమితమై మాట్లాడుతారా అని నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారు.

మంత్రి పదవి ఎరుగని అనంత జిల్లా కేంద్రం

4లో.

రాప్తాడులో రగులుతున్న రచ్చ..!

- ఎన్నికల వేళ కాకరేపుతున్న పార్టీల మార్పు వివాదం
- రామగిరి వైఎస్ ఎంపిపి వివాదంపై రగడ

ప్రజాశక్తి-అనంతపురం

రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గం అనగానే అక్కడి ఘర్షణ పూరిత వాతావరణం గుర్తుకు వస్తుంది. ఎన్నికల నేపథ్యంలో ఈ పరిస్థితి మరింత తారాస్థాయికి చేరుతుంది. ఎన్నికలు దగ్గరకు వచ్చే కొద్దీ ఆ నియోజకవర్గంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకుంటున్నాయి. ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న గుబులు ప్రజల్లో వ్యక్తం అవుతూనే ఉంటుంది. ప్రస్తుత ఎన్నికల సమయంలోనూ ఇదే వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది. టిడిపి, వైసిపి రెండు వైపుల నుంచి పార్టీల్లో చేరికలు గత 20 రోజులుగా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ

పిఆర్.కొట్టాల దళితులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

పార్టీల్లో చేరిక ఒక్కోసారి ఉద్రిక్తతలకు దారితీస్తోంది. తాజాగా రామగిరి మండలం పిఆర్.కొట్టాల ఎంపిటిసి, వైఎస్ ఎంపిపి సంపత్ కుమార్ పార్టీల మార్పుపై వివాదం సమస్యాత్మకం అయ్యింది. సంపత్‌కుమార్ పది రోజుల క్రితం వైసిపిని వీడి మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. తాజాగా అతను తాను వైసిపిలో కొసాగుతున్నా అంటూ ఒక వీడియోను శనివారం విడుదల చేశారు. అయితే టిడిపి నాయకులు దీన్ని కొట్టిపారేస్తున్నారు. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి సోదరుడు రాజారెడ్డి బెదిరించి సంపత్‌కుమార్‌ను బలవంతంగా ఎత్తుకెళ్లి ఆయన అలా చెప్పించారని ఆరోపిస్తున్నారు. టిడిపిలో చేరిన వ్యక్తిని వైసిపిలో చేరినట్టు చెప్పించారని మాజీ మంత్రి పరిటాల సునీత తెలియజేశారు. శనివారం సాయంత్రం పరిటాల

మిగతా 3లో

మతోన్మాద బిజెపితో దేశానికి ప్రమాదం

ఎన్నికల ప్రచారంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-అనంతపురం

మతోన్మాద బిజెపితో దేశానికి అత్యంత ప్రమాదమని, ఇలాంటి పార్టీ దానికి మద్దతు ఇచ్చే పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. ఇండియా కూటమి సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ అనంత నగరంలో శనివారం రెండో రోజు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. బిజెపి పాలనలో నరేంద్ర మోడీ భారతదేశ ఆర్థిక వనరులను తమ అనుచరులకు ధారాదత్తం చేసి దేశాన్ని ఆర్థిక ప్రమాదంలోకి నెట్టేశారన్నారు. భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడానికి మతోన్మాదులు పన్నాగం పన్నుతున్నారని



అనంతపురంలో జరిగిన రోడ్‌షోలో ప్రసంగిస్తున్న రామకృష్ణ

చెప్పారు. ఇలాంటి పాలకుల నుంచి దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జగన్‌లు నరేంద్ర మోడీకి వత్తాసు పలుకుతూ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారన్నారు. టిడిపి, వైసిపికి ఓటు వేస్తే బిజెపికి వేసినట్లే అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో అభివద్ధి శూన్యం

మిగతా 3లో

టిడిపి రెబల్ అభ్యర్థిగా బరిలో ఉంటా

8లో.

జగన్ అంటేనే అభివృద్ధి

ఎం.వీరాంజనేయులు

ప్రజాశక్తి-నార్పల

సంక్షేమ పథకాల సారథి జగనన్న అంటేనే అభివృద్ధి అని.. చంద్రబాబు పేరు చెబితే వెన్నుపోటు, కరువు గుర్తుకు వస్తుందని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు ఎద్దేవా చేశారు. శనివారం మండలంలోని బొందలవాడ, రంగాపురం, జంగంరెడ్డిపల్లి, గూగూడు, మూగేతిమ్మంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ సిఎం జగన్ నూతనంగా విడుదల చేసిన మేనిఫెస్టో పేదల అభ్యున్నతి, సంక్షేమాన్ని చేకూరే విధంగా ఉందన్నారు. 2019లో ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చారన్నారు. అదే బాటలో 2024 మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతిహామీని కూడా నెరవేరుస్తారన్నారు. ముఖ్యంగా రెండు విడతల్లో పెన్షన్ రూ.3000 నుంచి రూ.3,500 వరకూ పెంపు, రైతు భరోసా సాయం రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచినట్లు వివరించారు. సంక్షేమాన్ని కొనసాగిస్తూ ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా మేనిఫెస్టోని రూపొందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపి జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఎంఎస్ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, ఎంపిపి నాగేశ్వరరావు, సింగిల్‌విండో ఛైర్మన్ లోకనాథ్‌రెడ్డి, నాయకులు మొరసు రమణారెడ్డి, మొరసు సంజీవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, దుద్దుకుంట కేశవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైసిపి నాయకులు

నడిమిదొడ్డిలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-నార్పల

మండలం లోని నడిమిదొడ్డి గ్రామంలో టిడిపి నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతోపాటు టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆలం నరసానాయుడు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. దీనికితోడు స్వార్థ, కుట్రపూరిత రాజకీయాలు ఎక్కువయ్యాయన్నారు. దీంతో ప్రజలు విసిగిపోయారన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బండారు శ్రావణిశ్రీ, అంబికా లక్ష్మీనారాయణకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పిట్టు రంగారెడ్డి, ఎర్రినాగప్ప, ఆకుల అనిల్, ఆలం నాగర్జుననాయుడు, చంద్రబాబు, లక్ష్మీనాయుడు, తిప్పన్న, జాఫర్, రాజన్న, లక్ష్మినారాయణ, తలారి కుళ్లాయప్ప, చంద్రమోహన్‌రెడ్డి, నారాయణస్వామి, నాగర్జున, నల్లప్ప, రామాంజి, పెద్ద నల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టిడిపి నాయకులు

టిడిపిలో ఉపసర్పంచి చేరిక

శింగనమల : మండలంలోని సోదనపల్లి వైస్ సర్పంచి బ్యాళ్ల శ్రీనివాసులు శనివారం టిడిపిలో చేరారు. ఈమేరకు అనంతపురంలోని ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ నివాసంలో ఆమె తల్లి బండారు లీలావతి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లీలావతి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఎన్నికల్లో బండారు శ్రావణి గెలుపునకు మీ వంతు కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో అట్టే పరశురాముడు బిళ్లే లింగమయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, నాయకులు చితంబరిదొర, అట్టే రామాంజనేయులు, పేట ప్రసాద్‌రెడ్డి, అట్టే శంకర్, చౌడప్ప, ఏకిల ఆదినారాయణ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోని చేరిన వారితో బండారు లీలావతి

బీఎస్పీ అభ్యర్థి ప్రచారం

వజ్రకరూరు : ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి అంకె తిప్పేస్వామి శనివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి రానున్న ఎన్నికల్లో తనను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే ప్రజా సమస్యలు, వెనుకబడిన వర్గాల సమస్యలపై అసెంబ్లీలో గొంతుక వినిపించడానికి అవకాశం ఉంటుందన్నారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఎస్పీ నాయకులు

పోలింగ్ కేంద్రాల తనిఖీ

శింగనమల : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ వినోద్‌కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఆయా కేంద్రాల్లో వసతులు, ఏర్పాట్లపై స్థానిక అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అంతేగాకుండా ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఎలాంటి గొడవలు, అల్లర్లకు తావులేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఒ వెన్నెల శీను, తహశీల్దార్ శోభన్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, విఆర్‌ఒ తాతయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ జయశ్రీ, ఎస్ఐ చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ అంజన్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

అల్లర్లు సృష్టిస్తే చర్యలు : ఎస్ఐ

శింగనమల : ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా అల్లర్లు, గొడవలు సృష్టిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. శనివారం మండలంలోని జూలాకాలవ, తరిమెల, కల్లుమడి గ్రామాల్లో కవాతు నిర్వహించడంతోపాటు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ అందుకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. అలా కాకుండా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవడంతోపాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత ఎన్నికలకు సహకరించాలన్నారు. అలాగే మద్యం, గుట్కాలాంటి రవాణాలకు పాల్పడవద్దన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ చంద్రశేఖర్

పక్కాగా ఎన్నికల నియమావళి అమలు

రిటర్నింగ్ అధికారి గ్రంధి వెంకటేష్

అనంతపురం కలెక్టరేట్ : సాధారణ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న బృందాలన్నీ సమిష్టిగా పని చేసి ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని అనంతపురం అర్బన్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి గ్రంధి వెంకటేష్ అన్నారు. శనివారం అనంతపురం అర్బన్ నియోజకవర్గం(153) ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఆయా టీమ్‌లతో డ్వామా హాల్ సమావేశం నిర్వహించారు. అకౌంటింగ్, వివిటి, విఎస్‌టి, ఫ్లైయింగ్ స్క్వాడ్, ఎస్-ఎస్‌టి, ఎంఎంయు, కంట్రోల్ రూం, సింగిల్‌విండో పర్మిషన్ యూనిట్, కంట్రోల్ రూం ఇన్‌చార్జిలతో వారి విధుల నిర్వహణపై సమీక్షించారు. ఆయా టీంలు ఇప్పటి వరకూ నిర్వహించిన విధులు, అనుసరిస్తున్న రిజిస్టర్లపై అడిగి తెలుసుకున్నారు. ఆయా టీంలు రిజిస్టర్లు పొందుపరచి పక్కాగా రిపోర్టులు సమర్పించాలన్నారు. ప్రతి టీం వారి విధులు పక్కాగా పకడ్బందీ జాగ్రత్తగా నిర్వర్తించాలన్నారు. రాజకయ పార్టీలు వారు అనుమతులు లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించకూడదని, పాంప్లెట్‌లు, బహుమతులు పంచడం, వంటి వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌ఓ శివరామిరెడ్డి, పద్మావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న
రిటర్నింగ్ అధికారి గ్రంధి వెంకటేష్

అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

రాప్తాడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పేదలు, బడుగు బలహీన వర్గాల పక్షపాతినైన తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఓట్లు వేసి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో రాప్తాడు ప్రజలు చేసి చూపిస్తానని రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సాకే శంకర్ అన్నారు. శనివారం రాప్తాడు నియోజకవర్గం, అనంతపురం రూరల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చియ్యేడు, పూలకుంట, కృష్ణంరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమం, అభివృద్ధి పథకాలతో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని నిర్మాణం వంటి హామీలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి పార్టీ అన్నారు. పేదలు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దేశం, రాష్ట్రంలో రావాలన్నారు. రాప్తాడులోనూ కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఆదరించాలని కోరారు. మీ కుటుంబ సభ్యుడినై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న శంకర్

ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

వజ్రకరూరు : ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ తగలకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగరంగయ్య సూచించారు. శనివారం ఉరవకొండ మండల పరిధిలోని నెరమెట్లలో ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10 నుంచి, సాయంత్రం నాలుగు గంటల మధ్య ఎండలో తిరగరాదన్నారు. ఒకవేళ తిరిగితే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఎక్కువ సమయం ఎండలో పనిచేయడం వల్ల శరీరంలో నీరంతా చెమట రూపంలో వెళ్లిపోయి వడదెబ్బ తగులుతుందన్నారు. తద్వారా అధికజ్వరం, తలనొప్పి, మగతగా ఉండడం, అధిక దాహం వేయడం, తూలుతూ నడవడం లాంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు వడదెబ్బగా భావించి వెంటనే నీడపాటుకు చేర్చి దుస్తులు వదులు చేసి నీడకు తరలించాలన్నారు. వీలైనంత త్వరగా ఆసుపత్రికి తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు లలిత, సలీమాబేగం, భగవాన్‌దాస్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్.గూడూరులో నాకాబందీ

పుట్లూరు : మండల పరిధిలోని ఎస్.గూడూరు గ్రామంలోని పోలీసులు నాకాబందీ నిర్వహించారు. ఇందులో భాగంగా రౌడీషీటర్ల ఇళ్లు, కళ్లందొడ్లలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్రమణ్యం మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి గొడవలు, అల్లర్లకు తావు లేకుండా ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. అలాకాకుండా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హేమాద్రి, బిఎస్ఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పలువురు వైసిపిలో చేరిక

అనంతపురం : నగరంలోని 50వ డివిజన్‌కు చెందిన పలువురు టిడిపి నాయకులు వైసిపి నాయకురాలు సుజాత ఆధ్వర్యంలో శనివారం వైసిపిలో చేరారు. ఈమేరకు స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్వగృహంలో వెంకటరామిరెడ్డి వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో ముల్లా వలిబాషా, గౌస్‌పీరా, షేక్ రఫీ, మహమ్మద్ రఫీ, జిలాన్ బాషా, ముక్తియార్, సాయిరత్న, నూర్జాహాన్, షకీనా, దిల్షాద్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రమణారెడ్డి, అనిల్‌కుమార్‌గౌడ్, భవాని, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

రాయదుర్గం రూరల్ : అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని రాయదుర్గం తహశీల్దార్ చిట్టిబాబు సూచించారు. శనివారం మండల పరిధిలోని డి.కొండాపురంలో 'నీ ఓటు..నీ భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా, స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా వివాదాలకు తావు లేకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా గ్రామస్తులు సహకరించాలని కోరారు. అనంతరం రాయదుర్గం అర్బన్ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక దళాలు కవాతు నిర్వహించాయి

అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్ చిట్టిబాబు

నిబంధనల మేరకే ఎన్నికల ఖర్చులుండాలి

హిందూపురం పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత కుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ఎన్నికల కమిషన్ సూచించిన నియమ నిబంధనలకు లోబడే అభ్యర్థులు ఎన్నికల ఖర్చులు చేయాల్సి ఉంటుందని హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గం వ్యయ పరిశీలకులు అమిత కుమార్ తెలిపారు. శనివారం నాడు కలెక్టరేట్లోని మినీ కన్ఫరెన్స్ హాల్లో హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గంకు సంబంధించిన ఎన్నికల వ్యయ అంశాలపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమితకుమార్ మాట్లాడుతూ ఆర్‌పి చట్టం 1951లోని సెక్షన్ 77 ప్రకారం పార్లమెంట్‌కు పోటీ చేస్తున్న అభ్యర్థి రూ.95,00,000, అసెంబ్లీకి పోటీ చేస్తున్న అభ్యర్థి రూ.40,00,000కు మించి ఎన్నికల ఖర్చు చేయకూడదన్నారు. ప్రతి అభ్యర్థి నామినేషన్ వేసిన తేదీ నుంచి ఫలితాల ప్రకటన తేదీ వరకు ఎన్నికల ఖర్చులకు సంబంధించి ప్రత్యేక ఖాతాను నిర్వహించాలన్నారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తరువాత వివరాలను జిల్లా ఎన్నికల అధికారికి అందజేయాల్సి ఉంటుందన్నారు. లేకుంటే ఆర్‌పి చట్టం 1951లోని సెక్షన్ ఐఒఎ ప్రకారం ఎన్నికల కమిషన్ 3 సంవత్సరాల పాటు ఆ అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటించే అకాశం ఉందన్నారు. ఎన్నికల లావాదేవీలంతా ఒకే బ్యాంకు ఖాతా నుంచి మాత్రమే చేయాలన్నారు. అభ్యర్థి రూ.10వేలకు మించి నగదు రూపంలో ఎటువంటి విరాళం లేదా రుణాన్ని స్వీకరించరాదన్నారు. మే నెల 1నుంచి 10 తేదీల్లోపు అభ్యర్థుల ఖర్చులపై ఖాతాలో వివరాలను పరిశీలిస్తామన్నారు. ఎన్నికల నిర్వహణ, ఖర్చు తదితర వాటిపై ఎలాంటి సందేహాలు ఉన్నా తన ఫోన్ నెంబర్ 9059988885కు ఫోన్ చేసి మాట్లాడవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కొండయ్య, ఎన్నికల వ్యయపరిశీలన నోడల్ అధికారి వెంకట చలపతితో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి

తండ్రికి గాయాలు

నార్పల : మండల పరిధిలోని కేశేపల్లి సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని అక్కడికక్కడే మృతిచెందింది. తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే... నడిమిదొడ్డి గ్రామానికి చెందిన నాగార్జున, తన కూతురు ఝాన్సీ(9)తోపాటు చామలూరుకు చెందిన మరో విద్యార్థితో కలిసి 5వ తరగతి గురుకుల పాఠశాల పరీక్ష రాసేందుకు అనంతపురానికి ద్విచక్ర వాహనంలో తీసుకెళు ్తండగా కేశేపల్లి గ్రామ సమీపంలోకి రాగానే కుక్క అడ్డం వచ్చింది. దీంతో ద్విచక్ర వాహనం బోల్తా పడి ఝాన్సీ తల పగిలి అక్కడికక్కడే మృతిచెందింది. నాగార్జునతోపాటు మరో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు 108 ద్వారా అనంతపురం తరలించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. తర్వాత ఝాన్సీ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. కాగా విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకుని విద్యార్థిని మృతదేహాన్ని చూసి నివాళు లర్పించారు. అనంతరం గాయపడిన నాగార్జునను పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో టిడిపి నాయకులు తలారి తిప్పన్న, వెన్నపూస చంద్రమోహన్‌రెడ్డి, బొగ్గు నారాయణస్వామి, బొగ్గు నాగార్జున, కరివేపాకు నల్లప్ప, లోడుగు జగదీష్, బొగ్గు నాగశేషు, రాము, సూరి, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

మామిడి తోట దగ్ధం

ఆత్మకూరు : మండల పరిధిలో పి.సిద్ధలాపురం గ్రామంలో రైతు రాజేష్‌కు చెందిన మామిడి తోట విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. బాధిత రైతు తెలిపిన వివరాల మేరకు.. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షార్ట్ సర్క్యూట్ కావడంతో మంట వ్యాపించి మామిడి చెట్లతోపాటు బిందుసేద్యం పరికరాలు కాలిబూడిదయ్యాయన్నారు. దీంతో సుమారు రూ.5లక్షల వరకూ నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

మేడేను జయప్రదం చేయండి

హిందూపురం : తూముకుంట పారిశ్రామికవాడ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను 1వ తేదీ నిర్వహిస్తున్నట్లు తూమకుంట కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్ తెలిపారు. కార్మికులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మహారాజశ్రీ గుత్తి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P.NO:30/2022
Between:
మాసనూరు ఎర్రిస్వామి ...అర్జీదారుడు
And
జంగమ నీలావతి ...ప్రతివాది
To,
జంగమ నీలావతి W/o మాసనూరు ఎర్రిస్వామి
D/o జంగమ బసవరాజు, D.No:2/8, క్రిష్టాపురం గ్రామం, బొమ్మనహాల్ మండలం, అనంతపురం జిల్లా.
ప్రతివాదికి దావా నోటీసు
పై అర్జీని అర్జీదారుడు నీ నుండి విడాకులు పొందుటకు దాఖలు చేసినాడు. పై అర్జీ నీ యొక్క హాజరు కొరకు వాయిదా 02/05/2024 వ తేదిన వేయబడినది. కావున నీకేమైనా ఆక్షేపనలు ఉన్న యెడల ఉదయం 10:30 గంటలకు పై కోర్టు నందు స్వతహాగా గానీ వకీలు ద్వారా హాజరై ఆక్షేపనలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు నీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:02/05/2024
ఎన్.హేమాద్రి,
అడ్వకేట్, అర్జీదారుడి వకీలు, గుంతకల్లు
సెల్:9848620181

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, PUTTAPARTHI
O.S. 48/2022
Between:
E.Sri Ramulu ...వాది
V/S
S.Charitha
S.Reddy ...ప్రతివాది
Sammons To The Defendents No:1,2
To
1.S.Charitha D/o Late S.Prasad
2.S.Reddy S/o Late S.Prasad
All are Residings of Old D.No:1-139 bypass Road Kadiri at Present Residings of D.No:3-50 and 3-51 Hindupuramu Main Road Prathama Chikista Kendram, Gouram Street Kadiri Town and Post, Sri Sathya Sai District.
పై వాది మీపై దావాలోని నగదు మొత్తమును రాబట్టుకొనుటకు పై దావాను కోర్టులో వేసినారు. పై దావాలో కోర్టు వారు మీకు ఎన్నిసార్లు దావా సమన్లు మరియు O.S. 48/2022 తో పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేసినారు. కావున పై దావా తేది 02/05/2024వ తేదిన వాయిదా ఉన్నది. కావున మీరు సదరు వాయిదాకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవచ్చును. లేనంతట దావా మీ పరోక్షముగా తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
చల్లా రాజగోపాలు, B.A., L.L.B,
చల్లా బిందు, M.Com., L.L.B,
న్యాయవాదులు, పుట్టపర్తి, శ్రీ సత్యసాయి జిల్లా.
సెల్:6302132199,9440964058

మైనార్టీలను మోసం చేసిన జగన్

మాజీ ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్

ప్రజాశక్తి-హిందూపురం

మైనార్టీల అభివృద్ధి కోసం వస్తున్న నిధులను దారి మళ్లించి అభివృద్ధిని అడ్డుకోవడమే కాకుండా అడుగడుగున ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముస్లిములను మోసం చేశారని మాజీ ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ ఆరోపించారు. కూటమి అభ్యర్థి నందమూరి బాలకృష్ణను గెలిపించాలని కోరుతు శనివారం పట్టణంలో పలు వార్డులో ముస్లిం మైనార్టీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం సబ్ ప్లాన్ నిధులు వస్తే ఆ నిధులను దారి మళ్లించి అభివృద్ధిని అడ్డుకున్నారని చెప్పారు. ఇది చాలదన్నట్లు నాడు చంద్రబాబు నాయుడు దుల్హాన్ పథకం కింద పేద మైనార్టీ బిడ్డల వివాహం కోసం రూ.50 వేలు ఇస్తుంటే దానిని రూ.లక్ష ఇస్తామని నమ్మించి తీరా నిబంధనలు పేరుతో చాలా మందికి రాకుండా చేశారన్నారు. ఇలాంటి నమ్మక ద్రోహిని వచ్చే ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో హిందూపురం ఎమ్మెల్యేగా నందమూరి బాలకష్ణ, ఎంపిగా బికె.పార్థసారథిలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అనిల్‌కుమార్, దాదాపీర్, హిదాయతుల్లా, అజ్మతుల్లాతో పాటు పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్

పరీక్షా కేంద్రం వద్ద హాల్ టికెట్ నెంబర్ లను చూసుకుంటున్న విద్యార్థులు

ప్రశాంతంగా పాలిసెట్ పరీక్ష

ప్రజాశక్తి-హిందూపురం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎపి పాలీసెట్-2024 పరీక్ష శనివారం నాడు ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా పాలీసెట్-2024 స్థానిక సమన్వయకర్త, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.హరీష్ బాబు మాట్లాడుతు 2132 మంది విద్యార్థులకుగాను పట్టణంలో 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 2132 మంది విద్యార్థులు పరీక్షా హాజరు కావాల్సి ఉంటే 1905 మంది హాజరు అయ్యారన్నారు. ఇందులో 938 మాహిళా అభ్యర్థులకి గాను 826 మంది, 1194 పురుషులకి గాను 1079 మంది హాజరయ్యారని తెలిపారు. పరీక్షా విధానాన్ని సెంట్రల్ అబ్జర్వర్ లక్ష్మిపతి, జిల్లా అబ్జర్వర్ ప్రసాద్, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది పరిశీలించారు.

చరిత్రను తిరగరాద్దాం : వేణురెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఈ సారి ఎన్నికల్లో వైసిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులుగా మహిళలు పోటీ చేస్తున్నారని వారిని గెలిపించి చరిత్రను తిరగరాయాలని యూనియన్ నాయకులకు వైసిపి నాయకులు వేణురెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం వైసిపి కార్యాలయంలో వైసిపి నియోజకవర్గ పరిశీలకులు వలివేటి రాజారెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌టిసి ఆటో యూనియన్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురంలో వరుసుగా టిడిపి ఎమ్మెల్యేలను గెలిపిస్తున్నా ఆ ప్రాంత అభివృద్ధికి చేసింది శూన్యం అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపిస్తే అన్ని విధాలా హిందూపురాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ జబీవుల్లా, నూర్‌బాషా, నాగరాజ్, తుంగోడు మాము, ఖాజావలి, అశ్వర్థ, నాయకులు మార్కెట్ చాంద్ బాషా, 16వ వార్డు ఇన్‌ఛార్జి ఫారుక్ పాల్గొన్నారు.

వేణురెడ్డితో ఆటో యూనియన్ నాయకులు


వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు రాజీనామ పత్రాన్ని చూపిస్తున్న నరేష్

వైసిపికి పట్టణ కన్వీనర్ నరేష్ గుడ్‌బై

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం వైసిపి పట్టణ బిబ్లాక్ కన్వీనర్ బెల్లం నరేష్ ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. శనివారం తన వాటర్ ప్లాంట్‌లో విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి తన రాజీనామ లేఖను చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కొన్ని కారణాల వల్ల పార్టీ, తన పదివికి రాజీనామ చేశానన్నారు. రాజీనామ లేఖను సీఎం జగన్ మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్ లకు ఫ్యాక్స్ ద్వారా పంపినట్లు వెల్లడించారు.

స్కూటీలో చెలరేగిన మంటలు

నడిరోడ్డుపై దగ్ధం

కాలిపోతున్న స్కూటీ

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని మదీన మసీదు వద్ద ఓ స్కూటీలో ఉన్నఫలంగా మంటలు చెలరేగి కాలిబూడిదయ్యింది. శనివారం మధ్యాహ్నం మసీదు వద్ద ఉంచిన ఏపీ 02 ఏబీ.11685 నెంబరు గల స్కూటీలో మంటలు చేలరేగాయి. గమనించిన స్థానికులు మంటలను ఆర్పడానికి ప్రయత్నించినా ఫలితం లేకుండాపోయింది. అందరూ చూస్తుండగానే స్కూటీ మొత్తం కాలిపోయింది.

మొదటి పేజి తరువాయి

రాప్తాడులో రగులుతున్న రచ్చ..!

సునీత పిఆర్.కొట్టాలకు వెళ్లి ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. టిడిపిలోకి వచ్చిన సంపత్‌కుమార్‌ను మళీల వైసిపిలో చేరాలంటూ బెదిరించారన్నారు. ఈ క్రమంలో అడ్డుకోబోయిన దళిత మహిళపైనా దాడి చేసారని పరిటాల సునీత తెలియజేశారు. ఎన్నికల కమిషన్ స్పందించి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నేపథ్యంలో పార్టీలు మారినా ఎక్కడా గొడవల్లేకుండా ఉండాలని ఆమె పిఆర్.కొట్టాల గ్రామస్తులకు సూచించారు.

మతోన్మాద బిజెపితో దేశానికి ప్రమాదం

అన్నారు. ఇసుక మాఫియా, నాశిరకం మద్యం, రాష్ట్ర ఆర్థిక వనరులను దోచేయడానికి ఐదు సంవత్సరాల ఉపయోగపడిందన్నారు. ఇలాంటి పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. రోడ్‌షోలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి, సిపిఐ సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున, ఎన్. శ్రీరాములు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
ఆదివారం 28 ఏప్రిల్ 2024

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

గ్రామాల్లో పోలీసుల కవాతు

నార్పల : ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో కవాతు, కార్డెన్ సెర్చ్, గ్రామసభలు నిర్వహించినట్లు ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని బండ్లపల్లి, బి.పప్పూరు గ్రామాల్లో కవాతు నిర్వహించి ప్రశాంత ఎన్నికలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అనుమానితుల ఇళ్లలో సోదాలు చేశారు. తర్వాత గ్రామసభలు నిర్వహించి ఎన్నికల వేళ ప్రజలు ఎలా మెలగాలో వివరించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళాలు, పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.



మంత్రి పదవి ఎరుగని 'అనంత' జిల్లా కేంద్రం

ఒక్కరికీ అవకాశం ఇవ్వని పార్టీలు

సీనియర్ నేతలు ఎన్నికైనా అదే పరిస్థితి..!

అనంతపురం జిల్లా కేంద్రం అయిన అనంతపురం అర్బన్ నియోజకవర్గం రాజకీయాలకు కేంద్రంగా ఉంది. ఈ నియోజకవర్గం నుంచి హేమాహేమీలు పోటీ చేసి గెలుపొందారు. ఎందరు ముఖ్యులు ఈ స్థానం నుంచి గెలుపొందినా మంత్రి పదవి మాత్రం ఎవరినీ వరించలేదు. కేవలం ఎమ్మెల్యేలుగా మాత్రమే ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయా పార్టీల అధిష్టానం సైతం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలని ఆలోచన చేయలేదు. దీంతో అనంతపురం అర్బన్ కేంద్రం మంత్రి పదవి ఎరుగని నియోజకవర్గంగా మారింది.

ప్రజాశక్తి-అనంతపురం





అనంతపురం అసెంబ్లీ స్థానానికి ఇప్పటి వరకు 17 సార్లు ఎన్నికలు జరిగాయి. ఇందులో కాంగ్రెస్, కాంగ్రెస్-ఐ తొమ్మిది సార్లు, సిపిఐ రెండు సార్లు, టిడిపి మూడు సార్లు, వైసిపి రెండు సార్లు, సిపిఎం ఒకసారి విజయం సాధించాయి. ఆయా పార్టీల నుంచి ఉద్దండులు ఇక్కడి నుంచి ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించారు. అయితే వీరిలో ఎవరూ మంత్రి పదవి చేపట్టలేదు. అనంతపురం అర్బన్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బి.నారాయణరెడ్డి మూడుసార్లు విజయం సాధించారు. ఈ నియోజవకర్గం నుంచి అత్యధిక సార్లు గెలుపొందిన వ్యక్తి ఈయనే. 2004లో ఈయన గెలుపొందిన సమయంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి క్యాబినెట్‌లో స్థానం లభిస్తుందని బాగా ప్రచారం జరిగింది. అయితే అప్పటి జిల్లా రాజకీయ సమీకరణల దృష్ట్యా ఈయనకు మంత్రి పదవి దక్కలేదు. గత ఎన్నికల్లో వైసిపి నుంచి విజయం సాధించిన అనంత వెంకటామిరెడ్డికి మంత్రి పదవి వస్తుందని అందరూ భావించారు. అయితే రాజకీయ సమీకరణల నేపథ్యంలో రెండు సార్లు జరిగిన మంత్రి వర్గ విస్తరణలో ఆయనకు క్యాబినెట్ హోదా దక్కలేదు. ఈ నియోజకవర్గం నుంచి 60వ దశకంలో ఆంథోని రెడ్డి, ఎ.వెంకటరెడ్డిలు రెండు సార్లు గెలుపొందారు. వీరు మినహా మిగిలిన వారు ఒక్కోసారి మాత్రమే విజయం సాధించారు. అనంతపురం అర్బన్ స్థానంలో సగం మంది ఎమ్మెల్యేలు ప్రతిపక్ష పార్టీ నుంచి ఎన్నిక కావడం కూడా మంత్రి పదవి రాకపోవడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థి ఓడి ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి గెలుపొందడం ద్వారా ఆయన ఎమ్మెల్యేగా మాత్రమే కొనసాగాల్సి వచ్చింది. 17 సార్లు జరిగిన ఎన్నికల్లో సగం మంది ప్రతిపక్ష సభ్యులు ఎన్నికయ్యారు.

లోక్‌సభ, శాసనసభకు ప్రాతినిధ్యం

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేలకు మంత్రి పదవి రాకున్నా ఇక్కడి నుంచి శాసనసభకు ఎన్నికైన వారు లోక్‌సభకూ ఎన్నికై వారి ప్రత్యేకతను చాటుకున్నారు. ఇక్కడ నుంచి శాసనసభకు ఎన్నికైన వారిలో నలుగురు లోక్‌సభకు ఎన్నికయ్యారు. డి.నారాయణ స్వామి, అనంత వెంకటరెడ్డి, తరిమెల నాగిరెడ్డి, పి.ఆంథోనిరెడ్డి, అనంత వెంకటరామిరెడ్డిలు ఎంపీ, ఎమ్మెల్యే రెండు పదవులనూ అలంకరించారు. అనంతపురం అర్బన్ స్థానం నుంచి ప్రముఖుల ప్రాతినిధ్యం వహించినా మంత్రి పదవి లేకపోవడం ఒకింత నిరుత్సాహమే అని ఆయా పార్టీల నాయకులు చెబుతుంటారు.

అనంతపురం అసెంబ్లీ నుంచి ఇప్పటి వరకు ఎన్నికైన ఎమ్మెల్యేలు

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ
1962	పి.ఆంథోనిరెడ్డి	కాంగ్రెస్
1967	టి.నాగిరెడ్డి	సిపిఎం
1972	అనంత వెంకటరెడ్డి	కాంగ్రెస్
1978	బిటిఎల్ఎన్.చౌదరి	కాంగ్రెస్
1983	డి.నారాయణస్వామి	టిడిపి
1985	ఎన్.రామకృష్ణ	టిడిపి
1989	బి.నారాయణరెడ్డి	కాంగ్రెస్
1994	కె.రామకృష్ణ	సిపిఐ
1999	బి.నారాయణరెడ్డి	కాంగ్రెస్
2004	బి.నారాయణరెడ్డి	కాంగ్రెస్
2009	బి.గురునాథ్‌రెడ్డి	కాంగ్రెస్
2012	బి.గురునాథ్‌రెడ్డి	వైసిపి
2014	వి.ప్రభాకర్‌చౌదరి	టిడిపి
2019	అనంత వెంకటరామిరెడ్డి	వైసిపి

సిఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

వై.విశ్వేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి-బెలుగుప్ప

సిఎం జగన్‌తోనే అన్నివిధాలా రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని దుద్దేకుంట, అంకంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు సంక్షేమ పథకాలను లబ్ధిదారుల ఇళ్ల వద్దకే అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఒక్క దుద్దేకుంట ఎస్సీ కాలనీలోనే 180 ఇళ్ల పట్టాలు మంజూరు చేశామన్నారు. అలాగే రూ.17కోట్ల సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఇవి జీర్ణించుకోలేని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ మాయమాటలు చెబుతున్నారన్నారు. ఆయన మాటలను నమ్మవద్దన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, సిఎంగా జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వీరన్న, పెద్దన్న, త్రిలోకనాథ్‌రెడ్డి, రామాంజనేయులు, రత్నమ్మ, రుద్ర, బి.శివలింగప్ప, పి.నాగిరెడ్డి, హనుమంతురాయుడు, దేవనాథ్‌రెడ్డి, బ్రహ్మానంద, లక్ష్మన్న, దేవనాథ్‌రెడ్డి, అనిల్, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి ఓట్లు వేసేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి భువనేశ్వరి అన్నారు. శనివారం ఉరవకొండలోని 10వ వార్డు, రంగా స్ట్రీట్‌లో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి విశ్వేశ్వరరెడ్డి ఎమ్మెల్యేను చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం నేతలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో నమస్కరిస్తున్న వై.విశ్వేశ్వర్‌రెడ్డి

అలాగే ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల తండాలో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ సోదరుడు, ఉరవకొండ వైస్ ఎంపిపి శ్రీనాథ్‌రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యేగా విశ్వేశ్వరరెడ్డి, ఎంపీగా శంకరనారాయణకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అలాగే విడపనకల్లు మండలం గడేకల్, కురుబ, వడ్డేగేరి, కోట కాలనీల్లో వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జనరంజక పాలన సాగుతోందన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి విశ్వేశ్వరరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరణం భీమిరెడ్డి, సుశీల ఉమాశంకర్, ఓబులేష్, మహేశ్వరి, భూలక్ష్మి, మీనాక్షి, భాగ్యమ్మ, ప్రసాద్, శివప్ప, హంపయ్య, ఉమాశంకర్, ఎర్రన్న, జయరాముడు, కురువ చిన్న రామలింగ, పెద్ద రామలింగ, అశోక్‌రెడ్డి, శశిరెడ్డి, భీమసేన, ప్రతాప్‌రెడ్డి, సురేష్‌యాదవ్, నాగరాజు, భీమలింగ, మాధవరెడ్డి, తిరుమలేష్, మల్లు, అనిల్‌రెడ్డి, లాలెప్ప, అడివప్ప, వెంకన్న, మల్లప్ప, నెట్టి, వెంకటేష్, భీముడు, విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

'కాలవ' ఎన్నికల ప్రచారం

మహిళకు కరపత్రం అందజేస్తున్న కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం : పట్టణంలోని 28వ వార్డులో టిడిపి వార్డు ఇన్‌ఛార్జి ధనార్జున రాజశేఖర్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు హాజరై ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. అనంతరం టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రతినిధులు మహేష్, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

అభిమాన నే(హ)స్తం..!

ద్విచక్రవాహనంపై కాంగ్రెస్ జెండాతో ప్రచారం చేస్తున్న హుస్సేన్ పీరా

జిల్లాలో ఎన్నికల హడావుడి జోరుగా ఉంది. ఎటు చూసినా ప్రచారాల మోత మోగుతోంది. ఎవరికి వారు ప్రచారాలతో ముందుకు సాగుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొందరు వారి అభిమాన పార్టీకి మద్దతుగా ప్రచారం చేస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. అనంతపురం జిల్లా డీ.హిరేహాల్ మండలం కాంగ్రెస్ కార్యకర్త హుస్సేన్ పీరా సైతం ఒంటిరిగా ప్రచారం చేస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. తన ద్విచక్ర వాహనంకు మైకట్టుకుని కాంగ్రెస్‌కు ఓటేయ్యండి అంటూ గ్రామగ్రామాఇకి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. ప్రతి గ్రామానికి ఒంటరిగానే వెళ్తూ మైకు ద్వారా రాయదుర్గం కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాడు. తన తండ్రి కాంగ్రెస్ అభిమాని అని ఆయన స్ఫూర్తితో చిన్నతనం నుంచి తాను కూడా కాంగ్రెస్‌కు మద్దతుగా అన్ని ఎన్నికల్లోనూ ప్రచారం చేస్తున్నానని తెలియజేశారు.

ప్రజాశక్తి-డీ.హీరేహాల్

కాంగ్రెస్‌లోకి చేరిన వారికి కండువాలు కప్పుతున్న మధుసూదన్‌రెడ్డి

అధికారంలోకి వస్తే రూ.2లక్షల రైతు రుణమాఫీ

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల వరకు రుణ మాఫీ చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్ రెడ్డి తెలిపారు. శనివారం వజ్రకరూరు మండల పరిధిలోని గంజికుంట, తట్రకల్ గ్రామాల్లో సిపిఎం నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీతోపాటు ప్రత్యేక హోదా వస్తుందన్నారు. గత పదేళ్లలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. కేవలం వారి స్వార్థ రాజకీయాలు చేస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాయన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు బిజెపితో కుమ్మక్కై ప్రజల సంక్షేమం కోసం పాటుపడడం లేదన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తామని హామీ ఇచ్చిన టిడిపి, వైసిపి నాయకులు మాట నిలబెట్టుకోలేక పోయారన్నారు. ఆయా పార్టీలకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాగా తట్రకల్లు గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మధుసూదన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో సోమశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జయేందర్‌రెడ్డి, మల్లికార్జున, వసంతమ్మ, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ విరుపాక్షి, డిసిసి ఉపాధ్యక్షులు వడ్ల ఆంజనేయులు, కాంగ్రెస్ మండల కన్వీనర్ శ్రీకాంత్‌వర్మ, తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే సంక్షేమం, అభివృద్ధి

పయ్యావుల కేశవ్, అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-వజ్రకరూరు

టిడిపితోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు అంబికా లక్ష్మీనారాయణ, పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం కూడేరు మండల పరిధిలోని ఉదిరిపికొండ, శివరాంపేట, మరుట్ల మూడవ కాలనీ, తండా, మరుట్ల ఒకటి, రెండవ కాలనీలతో పాటు ఇప్పేరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లలో అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందన్నారు. ముఖ్యంగా ఉద్యోగ, నిరుద్యోగ, కార్మికులు, రైతులు తీవ్ర నిరాశ, నిస్పృహల్లో ఉన్నారన్నారు. అన్నివర్గాలకూ మేలు జరగాలంటే కేవలం టిడిపితోనే సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేస్తే సూపర్ సిక్స్ పథకాల ద్వారా రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం జరిగి అభివృద్ధి సాధించవచ్చున్నారు. కావున రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో మాట్లాడుతున్న పయ్యావుల కేశవ్

పలువురు టిడిపిలో చేరిక

ఉరవకొండ మేజర్ పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు నిరంజన్‌గౌడ్, వేల్పుల వాసుదేవ్, బోయ పద్మ టిడిపిలో చేరారు. వారికి పయ్యావుల కేశవ్ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే పయ్యావుల శ్రీనివాసులు సమక్షంలో విడపనకల్ గ్రామానికి చెందిన కురుబ కొమ్మి.ఎర్రిస్వామి, హనుమంతు, గురుస్వామి, కురుబ గోపాల్, తదితరులు టిడిపిలో చేరారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దాం

ఆమిలినేని యశ్వంత్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుని త్వరలో జరగబోయే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి అమలినేని సురేంద్రబాబును గెలిపిద్దామని ఆయన తనయుడు యశ్వంత్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని గోళ్ల గ్రామంలో నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పాలన అరాచకాలతో ప్రారంభమై రాష్ట్రం సర్వనాశనమైందని విమర్శించారు. నవరత్నాల పేరుతో ప్రజలను వంచించి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాక్షస పాలనలో దోపిడీలు, దౌర్జన్యాలు, దాడులతో సామాన్యులు అతలాకుతలం అయ్యారని ఆరోపించారు. సువర్ణ పాలన కావాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కావున నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి సురేంద్రబాబును ఎమ్మెల్యేగా, చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కవిత, బుజ్జన్న, వెంకటేశులు, రామ్మోహన్, లండన్ వెంకటేశులు, రాము, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అమిలినేని యశ్వంత్

జగన్‌రెడ్డి చేసిన మోసాన్ని క్రిస్టియన్లు గుర్తించాలి

దగ్గుపాటి ప్రసాద్, అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

క్రిష్టియన్లకు జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలని అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ సూచించారు. శనివారం నగరంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో టిడిపి క్రిష్టియన్ సెల్ విభాగం ఆధ్వర్యంలో పాస్టర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను క్రిష్టియన్ అని చెప్పుకున్న జగన్‌రెడ్డి వారి ఓట్లతోనే గద్దెనెక్కారన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత క్రిష్టియన్లకు ఏం న్యాయం చేశారో మీరే ఆలోచించుకోవాలన్నారు. తాము అధికారంలోకి వస్తే పాస్టర్స్ సంక్షేమానికి సంపూర్ణ తోడ్పాటును అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్రిష్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వర్, పాస్టర్ బిషప్ శామ్యూల్ శ్రీనివాస్, పాస్టర్ కృపాదాసు, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం ముమ్మరం

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 50 డివిజన్లు, నాలుగు పంచాయతీల్లో టిడిపి నాయకులు ప్రచారం ముమ్మరం చేశారు. ఓవైపు దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి, మరోవైపు దగ్గుపాటి సోదరుడు దగ్గుపాటి ప్రతాప్, దగ్గుపాటి సోదరుడు జగన్ సతీమణి సాయిలీల విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. వీరికితోడు జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు భవానీ రవికుమార్ ఆధ్వర్యంలో 27వ డివిజన్‌లో జనసేన, టిడిపి, బిజెపి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కూటమి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

వినూత్నంగా ముందుకెళ్తున్న దగ్గుపాటి

దగ్గుపాటి ప్రసాద్ ప్రచారంలో వినూత్నంగా ముందుకెళ్తున్నారు. ఉదయాన్నే అనంతపురంలోని న్యూటౌన్ జూనియర్ కళాశాల మైదానం, సాయిబాబా కళాశాల మైదానాలలో వాకర్స్, క్రీడాకారులు, విద్యార్థులను కలిసి ప్రచారం చేస్తున్నారు. వారిని చాలాసేపు ఆత్మీయంగా పలుకరిస్తూ క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. అలాగే కోర్టు రోడ్డు, ఆదిమూర్తి నగర్ తదితర ప్రాంతాల్లోని టీ కేఫ్‌లు, టిఫిన్ సెంటర్ల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. దగ్గుపాటి ఒక సామాన్య వ్యక్తిలా అందరితో కలిసిపోయి మాట్లాడటం చూసి స్థానికులు ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

వైసిపి విస్తృత ప్రచారం

డి.హీరేహాల్ : మండలంలోని గొడిసెలపల్లి గ్రామంలో వైసిపి నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు విశ్వనాథరెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వన్నూరుస్వామి, రాళ్ల తిమ్మారెడ్డి, రహంతుల్లా, బోయ మల్లికార్జున, తుండే వెంకటేష్, శివారెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, పులకుర్తి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలోని 23వ వార్డులో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సతీమణి యశోదమ్మ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మెట్టు గోవిందరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళు శిల్ప, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, వార్డు సభ్యులు మంజునాథ, కో ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్‌ఛార్జిలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి సతీమణి యశోదమ్మ

ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి

జగనన్నతోనే రాష్ట్రంలో సంక్షేమం

ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-గుత్తి

సిఎం జగనన్నతోనే రాష్ట్రంలో సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బసినేపల్లి తండా, బసినేపల్లి, ధర్మాపురం, యంగన్నపల్లి, ఊటకల్లు, బేతాపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారులను నిర్మించామన్నారు. తాగునీటి సమస్య పరిష్కరించామన్నారు. ముఖ్యంగా నవరత్న పథకాలతో అర్హులందరికీ లబ్ధి చేకూరిందన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకర్‌నారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎ.లావణ్య, ఎం.చంద్ర, చిన్న ఆంజనేయులు, కె.రమేష్‌నాయుడు, బి.శ్రీనివాస్‌రెడ్డి, జి.గోవర్ధన్‌రెడ్డి, క్రషర్ మధుసూదన్‌రెడ్డి, ఎ.సూర్యనారాయణరెడ్డి, వై.సుభాష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ యాదవ్, సి.మల్లయ్యయాదవ్, కె.కృష్ణమోహన్‌నాయుడు, ఎస్.రాముయాదవ్, లాలూనాయక్, ప్రసాద్, పి.శ్రీనివాసులు, పరమేష్, రామదాసు, చిన్న బూసప్ప, తిమ్మారెడ్డి, కౌన్సిలర్ సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.

యాదవుల ఆత్మీయ సమ్మేళనం

రాయదుర్గం : రాయదుర్గం పట్టణంలో శనివారం యాదవుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపికి చెందిన పలు యాదవ కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా రాయదుర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న బత్తల వెంకటరమణ

డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఆర్థికసాయం

కదిరి టౌన్ : కదిరి రూరల్ మండలంలోని గంగన్నగారిపల్లికి చెందిన ఎల్.మోహన్ మృతి చెందడంతో గ్రామస్తులు వైసిపి బిసి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల హరిప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన డాక్టర్ బత్తల హరిప్రసాద్ హాస్పిటల్ వద్దకు వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి డా. బత్తల వెంకటరమణ చేతుల మీదుగా రూ. 15వేలు అందజేశారు.

సిపిఎం పట్టణ కార్యదర్శిగా మారుతి

ధర్మవరం టౌన్ : సిపిఎం పట్టణ కార్యదర్శిగా కొత్తపేటకు చెందిన మారుతిని ఎన్నుకున్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, సభ్యులు జంగాలపల్లి పెద్దన్న ఆధ్వర్యంలో మారుతిని ఎన్నుకున్నారు. మారుతి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతానని తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం.. కాపాడిన పోలీసులు

లేపాక్షి : కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఆత్మహత్య కు యత్నించగా పోలీసులు కాపాడిన సంఘ టన శనివారం లేపాక్షిలో చోటుచేసుకుంది. లేపాక్షికి చెందిన సుధాకర్‌రెడ్డి తాగుడుకు బానిసై నిత్యం కుటుంబ సభ్యులతో గొడవ పడేవాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది సమీపంలోని చెరువు వద్దకు వెళ్లి ఆత్మహత్యకు పాల్పడేందుకు సిద్ధమ య్యారు. అటుగా వెళ్లిన స్థానికులు గమనించి సమాచా రం ఇవ్వడంతో ఎస్ఐ గోపీ పోలీసు సిబ్బందితో కలిసి హుటా హుటిన చెరువు వద్దకు చేరుకుని అతడు ఆత్మహత్యకు పాల్పడ కుండా నివారించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎస్ఐతో పాటు ఎఎస్ఐ షర్ఫుద్దీన్, సిబ్బంది చిన్నకేశవులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని చెన్నకేశవపురంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నాగభూషణం తెలిపారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్, సిద్దయ్యగుట్ట, ప్రియాంక నగర్, సాయినగర్, కళాజ్యోతి, అంజుమాన్ సర్కిల్, ఎస్ఎల్‌వి మార్కెట్, పిఆర్‌టి వీధి, ఎస్‌బిఐ కాలనీ, నెహ్రూనగర్, యాదవవీధిలోని కోట, తేరుబజార్, బడేసాబ్ వీధి, మార్కండేయ టెంపుల్, చెన్నకేశవస్వామి టెంపుల్, మార్కెట్ వీధి, బోయ వీధుల్లో విద్యుత్ సరఫరాలో అంతరా యం ఉంటుందని ప్రజలు సహకరించాలని ఏఈ కోరారు.

చిన్నారులకు ఉచిత ఖత్నా

పుట్టపర్తి : కొత్త చెరువులోని హజరత్ మస్తాన్ వలి దర్గాలో శనివారం జామియా మసీదు ఆధ్వర్యంలో ముస్లిం బాలురకు ఉచిత ఖత్నా కార్యక్రమం శనివారం నిర్వహించారు. మొత్తం 70 మంది చిన్నారులు రాగా వారికి వైద్యులు ఖత్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే చిన్నారుల తలిదండ్రులకు మందులు, కిరాణా సరుకులు అందజేశారు. ఇందులో పాల్గొన్న చిన్నారులు, వారి కుటుంబ సభ్యులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు అతావుర్ రహిమాన్, ఖయ్యుబ్ ఖాన్, దర్గా అకౌంటెంట్ నూర్ మొహమ్మద్, ఇమామ్ మహబూబ్‌బాషా, వార్డ్ మెంబర్ వాజిద్, జబీబు ఉల్లా, అహ్మద్ పాల్గొన్నారు.

మందులు, కిరాణా సరుకుల కిట్ అందజేస్తున్న నిర్వాహకులు

టిడిపి 'సూపర్‌సిక్స్'తో ప్రజలకు లబ్ధి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి రూరల్ మండలంలోని పెడపల్లి, సుబ్బరాయనిపల్లి, పెడపల్లి పెద్దతండా, చిన్న తండా గ్రామాల్లో శనివారం టిడిపి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. తెలుగుతమ్ముళ్లు ఇంటింటికీ వెళ్లి పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్, బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ, మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలనను తెలిపారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా పల్లె సింధూరరెడ్డిని, ఎంపిగా బికె పార్థసారథిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. టిడిపి అధికారంలోకి వస్తే సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహానంద, అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, డాక్టర్ రాఘవేంద్ర, మురళినాయక్, శ్రీరామ్‌నాయక్, బొమ్మయ్య, శివప్ప, ఆకుల కుళ్లాయప్ప, చంద్రశేఖర్‌రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు పెద్దన్న, శ్యాంసుందర్, వెంకటేష్ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుబ్బరాయనిపల్లిలో ఓట్లు అభ్యర్థిస్తున్న టిడిపి నాయకులు

జోరుగా టిడిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-రొద్దం

పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ, హిందూపురం ఎంపి అభ్యర్థి బికె.పార్థసారధికి మద్దతుగా సవిత మ్మ భర్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్ల ఎండను సైతం లెక్క చేయ కుండా జోరుగా ప్రచారం చేస్తున్నారు. టిడిపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మండల నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తలు శుక్రవారం దొడఘట్ట, రెడ్డిపల్లి, గోనిమేకలపల్లి, పెద్దగువ్వలపల్లి, ఆర్.కొట్టాల గ్రామాల్లో ఇంటింటి ప్రచా రం చేపట్టారు. వారు అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్, బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ, మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలన గురించి వివరించి రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం టిడిపిని గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా సవితమ్మ, ఎంపిగా బికె.పార్థ సారధిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, చంద్రమౌళి, చిన్నప్పయ్య, మండల కన్వీనర్ నరహరి, టైలర్ ఆంజనేయులు, మాధవనాయుడు, వెంకటరామిరెడ్డి, నరసింహులు, అశ్వర్థనారాయణ, వీరాంజనేయులు, పుల్లప్ప, తిరుపాల్‌నాయుడు, నాగేంద్ర, షణ్ముఖ, హరీష్, రాజప్ప, నారాయణప్ప, అంజనప్ప పాల్గొన్నారు.

ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

పార్టీలో చేరిన వారితో మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డి

మంత్రి సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని 35వ వార్డు కౌన్సిలర్ మద్దన జయరాములు ఆధ్వర్యంలో ముదిరెడ్డిపల్లిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి సమక్షంలో పలువురు వైసిపిలో చేరారు. వీరందరికి మంత్రి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంత, దీపిక, మాజీ సమన్వయ కర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

పొరిగింటి వారితో గొడవ.. సెల్ టవర్ ఎక్కిన వ్యక్తి

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మండలంలోని మలకవేముల క్రాస్‌లో శనివారం ఓ వ్యక్తి సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. వివరాలు.. మలకవేముల క్రాస్‌లో పక్క పక్కనే నివాసం ఉంటున్న రెండు కుటుంబాల వారు తరచూ గొడవ పడుతుండేవారు. ఈ క్రమంలో శనివారం ఓ ఇంటిపై రంగు నీళ్ల పడ్డాయనే కారణంతో మరోమారు గొడవ పడ్డారు. ఆ గొడవ కాస్త పెద్దది కావడంతో నాగరాజునాయక్(45) సమీపంలోని సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. సమాచారం అందుకున్న రూరల్ సిఐ కృష్ణంరాజు నాయక్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని టవర్ ఎక్కిన వ్యక్తిని సముదాయించి కిందికి దింపారు. అలాగే ఇరు వర్గాల వారిని పిలిచి జడ్పిటిసి తిరుమల సేవే నాయక్‌తో కలిసి రాజీ కుదుర్చి ఇకపై గొడవ పడరాదని చెప్పి పంపించారు.

అలరించిన విద్యార్థుల జానపద నృత్యాలు

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

గోవా రాష్ట్ర సత్యసాయి భక్తులు తొలిసారిగా రెండు రోజుల క్రితం పర్తియాత్ర ద్వారా పుట్టపర్తికి చేరుకున్నారు. గోవా రాష్ట్ర సత్యసాయి వైస్ ప్రెసిడెంట్ శనివారం భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చాలా ఏళ్లుగా పర్తి యాత్ర ద్వారా పుట్టపర్తికి రావాలని అనుకుంటున్నామని, అయితే ఈ సంవత్సరం స్వామి అనుగ్రహం లభించిందన్నారు. సత్యసాయి బాబా 1968, 1970లో గోవాలో పర్యటించారన్నారు. అనంతరం బాల వికాస్ పిల్లలు పుగ్డి, కట్టి, కళ్షి ధన్‌గర్, నమన్ గోవా రాష్ట్ర సంప్రదాయ నృత్యాలతో భక్తులను ఆకట్టుకున్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థులు

కేతిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిన సంగాలతండా వాసులు

వైసిపిలోనే కొనసాగుతాం

సంగాలతండా వాసులు

ప్రజాశక్తి-బత్తలపల్లి

తాము ఎలాంటి ప్రలోభాలకు లొంగేది లేదని, వైసిపిలోనే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డితోనే ఉంటామని సంగాలతండా వాసులు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నివాసంలో శనివారం సంగాల తండాకు చెందిన 20 కుటుంబాలు తిరిగి కేతిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. వీరు ఈ నెల 24వ తేదీ పరిటాల శ్రీరామ్ సమక్షంలో టిడిపిలో చేరిన విషయం తెలిసిందే. అయితే తాము ఎలాంటి ప్రలోభాలకు లొంగేది లేదని గోగుల నారాయణస్వామి. గోగుల శివయ్య అనుచరవర్గం సర్పంచి రాజశేఖర్‌రెడి,నాయకులు సూర్యనారాయణరెడ్డి, చెన్నారెడ్డితో కేతిరెడ్డిని కలిసి వివరించారు. తాము వైసిపిలోనే కొనసాగుతామని, కేతిరెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. వారికి కేతిరెడ్డి వైసిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

పాత్రికేయుల మండల నూతన కమిటీ

నల్లచెరువు : మండలంలో వివిధ దిన పత్రికల్లో పని చేస్తున్న పాత్రికేయులు శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారందరూ చర్చించి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కె.శ్రీనివాసులు, అధ్యక్షులుగా కటికమురుపల్లి ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా డి.నాగరాజు, రఘులను ఎన్నుకున్నారు. సమావేశంలో పాత్రికేయులు హరి, విజయ్‌రెడ్డి, లతీఫ్, కృష్ణమూర్తి, ఆంజనేయులు, బి.బాబు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

కదిరి టౌన్ : పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో చౌటుతండా ఉపసర్పంచితో పాటు 17 వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరాయి. వారికి కందికుంట టిడిపి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ సమచిత స్థానం కల్పిస్తామని, గెలుపు కోసం కృషి చేయాలని కందికుంట వారికి సూచించారు.

వైసిపిలో యువకుల చేరిక

ప్రజాశక్తి-కదిరి టౌన్

మున్సిపాలిటీ పరిధిలోని 13, 14, 32వ వార్డుకు చెందిన 30 మంది యువకులు శనివారం సయ్యద్ బాబ్‌జాన్ ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. వారికి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్.మక్బూల్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ నజిమున్నిసా సాధిక వైసిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మక్బూల్ మాట్లాడుతూ ప్రజాసంకల్ప యాత్రలో నిరుపేదల కష్టాలు తెలుసుకొని నవరత్నాలు పేరిట పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు, ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన ఏకైక సిఎం జగన్ అన్నారు. పార్టీలో చేరిన వారందరూ వైసిపి గెలుపునకు కృషి చేయాలని సూచించారు. చేరిన వారిలో వహీద్ అలీ, బాబ్‌జాన్, ఫరూక్, యాసిన్, సాధిక్, ముబారాక్, రియాజ్, ఫయాజ్, షారుక్, రియాజ్, జబివుల్లా, సనావుల్లా, ముబారక్, ఉస్మాన్, సయ్యద్‌బాషా, షబ్బీర్, ఖాదర్‌బాషా, గౌస్, ఇబ్రహీం, శంశీర్, నూరుద్దీన్ ఉన్నారు.



మక్బూల్ సమక్షంలో చేరిన 13, 14, 32 వార్డుల యువకులు

ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి శ్రేణులు

'కందికుంట'ను గెలిపించుకుందాం

ప్రజాశక్తి-గాండ్లపెంట

వచ్చే ఎన్నికల్లో కదిరి ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌ను గెలిపించుకుందామని మండల కన్వీనర్ సి.కొండయ్య, ఎ.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. వారు శనివారం స్థానిక గంగభవాని వీధి, మసీదు వీధి, దళిత కాలనీ, తదితర కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. వారు ఇంటింటికీ వెళ్లి పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్, బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ, మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలనను తెలిపారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కందికుంటను, ఎంపిగా బికె పార్థసారథిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వారి వెంట సర్పంచి ఎస్.శివప్ప నాయుడు, మాజీ ఎంపిపి డి.గంగరాజు, మాజీ సర్పంచి ప్రసాద్, డి.ఆనంద్, అక్రంబాషా, కార్యకర్తలు ఉన్నారు.



వికలాంగుడిని ఓటు అభ్యర్థిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి అభ్యర్థులను ఆశీర్వదించండి

ప్రజాశక్తి-ఓబులదేవరచెరువు

ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పుట్టపర్తి ఎమ్మెల్యేగా పల్లె సింధూరారెడ్డిని, హిందూపురం ఎంపిగా బికె.పార్థసారథిని గెలిపించుకుందామని టిడిపి నాయకులు కోరారు. టిడిపి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కొండకమర్ల పంచాయతీలోని గజ్జికుంటపల్లి తండాలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. వారు ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రచారంలో నాయకులు ఎద్దుల ప్రమోద్‌కుమార్‌రెడ్డి, షఫీ, డాక్టర్ జాకీర్, జయచంద్రారెడ్డి, సర్పంచి రేణుకబాయ్, షానవాజ్, శంకర, జనసేన నాయకులు బయన్న, సతీష్, కేశవ్, చంద్ర, చంద్రాయుడు, బడిశం రామాంజనేయులు పాల్గొన్నారు.

'సూపర్‌సిక్స్'ను ప్రతి ఇంటికీ తీసుకెళ్దాం

సోమందేపల్లి : టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లామని ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. పెనుకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆమె పెనుకొండ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై తెలిపారు.

టిడిపిలో పలువురు చేరిక

రొద్దం మండలంలోని గోనిమేకలపల్లి బాబు సవితమ్మ సమక్షంలో టిడిపిలో చేరారు. అలాగే సోమందేపల్లి మండలం ముద్దపుకుంట హరీష్, లింగమూర్తి, జనార్దన్, క్రిష్టప్ప, పెనుకొండ పట్టణం లోని బోయపేటకు చెందిన వేణు, నారాయణస్వామి, పోతన్న, మూర్తి, తదితరులు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వారికి సవితమ్మ టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించిన సవితమ్మ

పుట్టపర్తిని అభివృద్ధి పథంలో నడిపిస్తాం : పల్లె

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరారెడ్డికి మద్దతుగా శనివారం ఆయన మండలంలోని బీడుపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా పల్లెపై స్థానికులు పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. పల్లె మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం ప్రశాంతంగా ఉండాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేసి పల్లె సింధూరారెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. భూ దందాలు, అరాచకాలు, దౌర్జన్యాలు, వేధింపులు పోవాలంటే వైసిపి అభ్యర్థి శ్రీధర్‌రెడ్డిని ఓడించాలని కోరారు. శ్రీధర్‌రెడ్డి నుంచి పుట్టపర్తిని కాపాడుకుందామన్నారు. సైకో పాలనతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని, కావున ఎన్నికల్లో వైసిపికి చరమ గీతం పాడాలని కోరారు. టిడిపి తీసుకొచ్చిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా పల్లె సింధూరారెడ్డిని, ఎంపిగా బికె. పార్థసారథిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

సింధూరారెడ్డికి మద్దతుగా భర్త ప్రచారం

ప్రచారంలో పాల్గొన్న టిడిపి శ్రేణులు

పుట్టపర్తి అర్బన్ : పుట్టపర్తి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరారెడ్డికి మద్దతుగా శనివారం ఆమె భర్త పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయన స్థానిక టిడిపి శ్రేణులతో కలిసి నల్లమాడ పంచాయతీలోని ఎద్దులవాండ్లపల్లి, పెద్దకోట్లపల్లి, సోమగుట్టపల్లి, కొండ్లోళ్లపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే పల్లె సింధూర రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం పని చేసే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు. అంతకు ముందు కిషోర్‌రెడ్డికి స్థానికులు అపూర్వ స్వాగతం పలికారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా పల్లె సింధూరారెడ్డిని, హిందూపురం ఎంపిగా బికె.పార్థసారథిని గెలిపించాలని కోరారు.

వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం : ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి - సోమందేపల్లి

ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేద్దామని పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. ఆమె శనివారం పెనుకొండ పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను గ్రామంలోని ప్రతి ఒక్కరికీ తెలపాలని కోరారు. జగన్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపికే దక్కుతుందన్నారు. తిరిగి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలంటే జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం అన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

సమావేశంలో మాట్లాడుతున్న ఉషశ్రీచరణ్

పరిగి : పెనుకొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ భర్త చరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పలువురు టిడిపి సీనియర్ నాయకులు వైసిపిలో చేరారు. ఊటుకూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి సుధాకర్‌రెడ్డి, కొడిగెనహళ్లి జడ్‌పి హెచ్ఎస్ కమిటీ ఛైర్మన్ శ్రీదేవి వైసిపిలో చేరారు. కార్యక్రమంలో వైపి నాయకులు ప్రభాకర్, రమణ, ఊటుకూరు భాస్కర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

పరిగిలో టిడిపి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-పరిగి

పోలింగ్ రోజు సమీపిస్తుండడంతో టిడిపి ఎన్నికల ప్రచారంలో వేగం పెంచింది. మండలంలోని కొడిగెనహళ్లి, సుబ్బరాయనిపల్లి గ్రామాల్లో శనివారం ఆ పార్టీ మండల శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే వైసిపి ప్రభుత్వంలో నిరుద్యోగులు, విద్యావంతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రోడ్లు, డ్రెయినేజీ, తదితర సమస్యలు పరిష్కారం కావాలంటే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా సవితమ్మను, ఎంపిగా బికె పార్థసారథిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో నాయకులు ఎస్ఎస్.గోవిందరెడ్డి, సూర్యనారాయణ, కిష్టప్ప, వెంకటేష్, సతీష్ పాల్గొన్నారు.

పరిగిలో ఓటు అభ్యర్థిస్తున్న టిడిపి నాయకులు

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

పరిగిలోని 40 ఇళ్ల కాలనీకి చెందిన టిడిపి నాయకుడు నరసింహప్ప, 9 ఇళ్ల కాలనీకి చెందిన అశ్వత్థమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే పెనుగొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ భర్త వెంకటేశ్వర్లు వారి మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు డిఎస్ఎల్ శ్రీనివాసులు, ఆంజనేయులు, గంగాధర్ ఉన్నారు.

'కందికుంట'కు మద్దతుగా భార్య ప్రచారం

ప్రజాశక్తి-కదిరి టౌన్

కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌కు మద్దతుగా శనివారం ఆయన భార్య యశోదమ్మ పట్టణంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. పట్టణంలోని 5వ వార్డులో ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ఎన్నికల్లో టిడిపిని గెలిపించి వైసిపి అభ్యర్థులకు గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. పేదలు, వారి సంక్షేమం కోసం ఆలోచించే ఏకైక పార్టీ టిడిపి అన్నారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కందికుంటను, ఎంపిగా బికె.పార్థసారథిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆమె వెంట టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు ఉన్నారు.

సవితమ్మ సమక్షంలో టిడిపిలో చేరిన నాయకులు

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

గోరంట్ల : పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శనివారం పెనుకొండ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో పలువురు టిడిపిలో చేరారు. మండలంలోని రెడ్డిచెరువుపల్లి, కాలేగుంటపల్లి గ్రామాల్లోని వైసిపికి చెందిన 20 కుటుంబాలు టిడిపిలో చేరారు. రెడ్డి చెరువుపల్లి నుంచి అనిత వెంకటనారాయణ, నాగలక్ష్మి వేణుగోపాల్, ఆదిమూర్తి, సోమశేఖర్, రామాంజనప్ప, కాలేగుంటపల్లి నుంచి భూషణ, శ్రీనివాసులు, హరీష్, రవికుమార్, రామాంజనేయులు, గంగాధర్, నరసింహులు టిడిపిలో చేరగా సవితమ్మ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, నాయకులు బాలకృష్ణచౌదరి, ఉత్తమ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.

మక్బూల్‌ని గెలిపించుకుందాం : ఎంపిపి

ఎంపిపి రఫీనాయక్

తలుపుల : కదిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్‌ని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని ఎంపిపి రఫీ నాయక్ పేర్కొన్నారు. తలుపులలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపితోనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి సాధ్యమన్నారు. జగన్ పాలనలో అర్హులందరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని గెలిపించాలని కోరారు. అలాగే రఫీనాయక్ మండలంలోని ప్రతి గ్రామంలో మక్బూల్‌కు మద్దతుగా ప్రచారం చేపట్టారు. గడప గడపకూ వెళ్లి, ఉపాధి కూలీలను కలిసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.

లింగారెడ్డిపల్లిలో వనభోజనాలు

బత్తలపల్లి : మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామస్తులు శనివారం వనభోజనాలకు వెళ్లారు. శ్రీరామనవమి పండుగ అనంతరం వనభోజనాలకు వెళ్లడం ఆనవాయితీగా. అందులో భాగంగా శనివారం గ్రామంలోని చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఇళ్లకు తాళాలు వేసి సమీప వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి చెట్ల కిందనే రోజంతా గడిపారు. బావుల వద్ద పూజలు నిర్వహించారు. గ్రామస్తులు అక్కడే వంటలు చేసుకుని విందు ఆరగించారు. సాయంత్రం అందరూ గ్రామంలో ఏర్పాటు చేసిన తోరణం కింద ఇళ్లకు చేరుకున్నారు. కార్యక్రమంలో గుర్రం వనజ, గుర్రం శ్రీనివాసరెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వైసిపితోనే అభివృద్ధి సాధ్యం

కొత్తచెరువురూరల్ : వైసిపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని పుట్టపర్తి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌రెడ్డి బామ్మర్ది రాఘవరెడ్డి తెలిపారు. ఆయన శనివారం స్థానిక వైసిపి శ్రేణులతో కలిసి మండలంలోని లోచర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కుండలు తయారు చేస్తున్న కార్మికులను కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మేనిఫెస్టోలో ఇచ్చిన వాటిని ప్రతి ఒక్కటీ అమలు చేస్తామన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యేగా శ్రీధర్‌రెడ్డిని, ఎంపీగా శాంతమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి, సర్పంచి గంగులమ్మనారాయణస్వామి, రమణారెడ్డి, రాజారెడ్డి, నాయకులు వాల్మీకి శంకర్, నాగభూషణ్, అశోక్‌రెడ్డి, అంగడి సత్తి, నాగరాజు, భాస్కర్, వెంకటరాముడు, ఎల్లప్ప, సూరి, అశోక్ పాల్గొన్నారు

ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న రాఘవరెడ్డి, వైసిపి శ్రేణులు

అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టండి

పుట్టపర్తి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి

ప్రజాశక్తి-కొత్త చెరువు రూరల్

పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే వ్యక్తినే ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని టిడిపి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. ఆమె శనివారం జనసేన, బిజెపి, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కొత్తచెరువు మండలం బైరాపురం, బండ్లపల్లి పంచాయతీలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆమెకు స్థానిక ప్రజలు మంగళహారతులు పట్టి పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ఆ తర్వాత ఆమె ఎద్దుల బండిపై ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె ఇంటింటికీ వెళ్లి పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్, బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలన, స్థానిక ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలను ఎండగట్టారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం టిడిపిని గెలిపించాలని కోరారు. వైసిపి విధ్వంస పాలనకు స్వస్తి పలకాలని అన్నారు. టిడిపిని గెలిపిస్తే జిల్లాకు పరిశ్రమలు తీసుకొస్తామని, సాగు, తాగు నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. యువత భవిష్యత్ కోసం పరితపించే వ్యక్తి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. నియోజక వర్గంలో ప్రశాంత పాలన కావాలంటే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా బికె.పార్థ సారథిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఎద్దులబండిపై నుంచి ప్రజలకు విజయ సంకేతం చూపుతున్న పల్లె సింధూరరెడ్డి

కాంగ్రెస్ గెలుపు.. అభివృద్ధికి మలుపు..

పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

కాంగ్రెస్‌పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు అని పుట్టపర్తి నియోజకవర్గ ఆ పార్టీ అభ్యర్థి దాదిరెడ్డి మధు సూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన శనివారం మండలంలోని కొండకమర్ల పంచాయతీలోని చింతమానుపల్లి, కమ్మవారి పల్లి, బాలప్పగారిపల్లి, గౌరాపురం, దాదిరెడ్డిపల్లి, తిప్పేపల్లి తండా, హరిజన వాడ, తిప్పేపల్లి, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ వెళ్లి గతంలో కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని పథకాలను తెలిపారు. గత పదేళ్లలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు అభివృద్ధి చేయకపోగా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎపికి ప్రత్యేక హోదా, విభజన హామీలు, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, తదితర లబ్ధి చేకూరుతుందన్నారు. నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని తెలిపారు. అభ్యర్థి వెంట నాయకులు గౌస్‌బాషా, జౌళి బాబు, వాసుదేవరెడ్డి, సురేంద్రరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ నాయకులు హర్ష భగత్, హరి, సతీష్ పాల్గొన్నారు.

ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న అభ్యర్థి మధుసూదన్‌రెడ్డి

టిడిపి అధికారంలోకి వస్తే రైతాంగానికి పెద్దపీట

పంచాయతీ వ్యవస్థ బలోపేతం, తండాల అభివృద్ధి : ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి-కదిరి టౌన్

రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి రాగానే రైతాంగానికి పెద్దపీట వేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన రూరల్ మండలంలోని ఎర్రదొడ్డి పంచాయతీలోని మీటేనాయక్ తండా, రాందాస్ తండా, వై.కొత్తపల్లి, నాగూర్ మండపల్లి, ఎర్రదొడ్డి గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో కందికుంటకు మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ చంద్రబాబు ప్రకటించిన పథకాల కర పత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా బికె.పార్థసారధిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కందికుంట మాట్లాడుతూ వైసిపి పాలనలో ఇన్‌పుట్ సబ్సిడీ, డ్రిప్ పరికరాలు, పనిముట్లు ఇవ్వకుండా రైతాంగాన్ని పూర్తిగా దెబ్బతీసిందన్నారు. వైసిపి అధినేతతో పాటు నాయకులు కేవలం ఎన్నికల్లో గెలవాలనే తపన తప్ప ప్రజలను ఆదుకోవాలనే ఆలోచన లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత పంచాయతీ వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కూటమి అధికారంలోకి రాగానే పంచా యతీలు, తండాలను బలోపేతం చేస్తామన్నారు. ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చి రైతాంగాన్ని ఆదుకొని ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని యువతకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట రూరల్ మండల కన్వీనర్ చెన్నకేశవులు, కుపేంద్రరెడ్డి, ఈశ్వర్‌నాయక్, హరి, కరుణాకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, నర్సారెడ్డి పాల్గొన్నారు.

ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న కందికుంట

హిందూపురం అభివృద్ధి, సంక్షేమమే వైసిపి అజెండా

దీపికను గెలిపించి జగన్‌కు కానుకగా ఇద్దాం : రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ మే అజెండాగా ముందుకెళ్తున్నామని, వైసిపి పాలనలో జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లి వివరించి టిడిపి కంచుకోటలో వైసిపి జెండా ఎగరవేయాలని ఆ పార్టీ రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని జెవిఎస్ ప్యాలెస్‌లో శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా బూత్ కమిటీ మెంబర్లు, కన్వీనర్లు, నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సాయంత్రం ఆర్ఎంఎస్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన వాల్మీకుల ఆత్మీయ సమావేశంలో పెద్దిరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 4 దశాబ్దాలు గా హిందూపురం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, ఇందుకు స్థానిక నాయకత్వం లేకపోవడమే ప్రధాన కారణం అన్నారు. ఇక్కడి ప్రజలు నాటి ఎన్టీఆర్ నుంచి నేటి బాలకృష్ణ వరకూ వారిని ఆదరించడం వల్ల వారికి ఈ ప్రాంత సమస్యలు తెలియక అభివృద్ధి కుంటు పడిందన్నారు. చంద్రబాబు రాయలసీమకు తీరని ద్రోహం చేశారన్నారు. ఓటుకు నోటు కేసు కోసం ఉమ్మడి రాజధాని హైదరాబాద్, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని విమర్శించారు. దీపిక నామినేషన్ సమయంలోనే ఇక్కడ పోటీలో ఉన్న బాలకృష్ణకు ఓటమి భయం చుట్టుకుందని, ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేసి దీపికమ్మను గెలిపించి జగన్‌కు కానుకగా ఇద్దాం అన్నారు. రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజక వర్గంగా తీర్చిదిద్దుదామన్నారు. ఈ సందర్భంగా 300 ఎరుకుల కుటుంబాలు వైసిపిలోకి చేరగా వారికి పెద్దిరెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశాల్లో జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షులు నవీన్‌నిశ్చల్, ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, దీపిక, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ ఛైర్మన్లు జిబివుల్లా, బలరామిరెడ్డి, కొండూరు వేణుగోపాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలోకి చేరిన ఎరుకులతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి

ముగిసిన తొలి ఘట్టం..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి



అనంత వీక్షణం

ఎన్నికల తొలిఘట్టం ఈ వారం లో ముగిసింది. నామినేషన్లు దాఖలుకు గడువు పూర్తయింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెద్దఎత్తునే నామినేషన్లను అభ్యర్థులు వేశారు. ప్రధాన పార్టీలతో పాటు కొత్తపార్టీల తరుపున కూడా నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నామినేషన్ల స్వీకరణ గడువు ముగుస్తున్న సమయంలో పెద్ద హడావుడే నడిచింది. ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపిల అభ్యర్థులు నామినేషన్ల సమయంలోనే తమ బలాన్ని చూపిం చే ప్రయత్నం చేశారు. వేలాది మందిని జనసమీకరణ జరిపి నామినేషన్లు వేశారు. ఒకవైపు ఎండలు మండుతున్నా రాజకీ య పార్టీలు అలసిపోలేదు. ఎండ వేడిమికి పోటీగా నేతల హడావుడి కనిపించింది. ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం ఒక్కో అభ్యర్థి ఖర్చుపై నిఘా ఉందని చెప్పినా నేతలు మాత్రం ఈ హడావుడికి డబ్బుల ప్రవాహాన్ని పారించారు. కోట్లాది రూపాయలు ఒక్క నామినేషన్ల సమయంలోనే ఖర్చు పెట్టడం జరిగింది. ఇదే సమయంలో బీ ఫామ్‌లు ఆయా పార్టీల నేతలు అందుకుని ఊపిరి పీల్చుకున్నారు. జిల్లాలో మడకశిర మాత్రం టిడిపి అభ్యర్థి మారారు. దీంతో అక్కడ టిడిపిలో అసమ్మతి మంటలు చెలరేగాయి. టిక్కెట్టు ఖరారై రద్దయిన మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు సునీల్‌కుమార్ స్వతంత్రంగా పోటీకి సిద్ధపడటం గమనార్హం. నామినేషన్ల సమయంలో ఇదే రకంగా హిందూపురం అసెంబ్లీకి టిడిపి అభ్యర్థికి పోటీగా బిజెపి నాయకడు పరిపూర్ణానంద స్వామి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ రెండు మినహా ఎక్కడా రెబ ల్స్ నామినేషన్లు వేయలేదు. అభ్యర్థుల ఖరారు సమయంలో పెద్ద ఎత్తున అస మ్మతులు వ్యక్తం చేసిన నాయకులెవరూ ఈ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేసేం దుకు సిద్ధపడలేదు. సిట్టింగు స్థానాలను వదులుకున్న నేతలు కూడా మౌనంగానే ఉండిపోయారు. దీంతో పెద్దగా రెబల్స్ బెడద కనిపించలేదు. కొన్ని నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థుల పేర్లను పోలిన వారు నామినేషన్లు వేసినట్టు కనిపిస్తున్నారు. ఈ రకంగా రాయదుర్గంలో కాలవ శ్రీనివా సులు పేరును పోలిన వ్యక్తులు, కదిరిలో మక్బూల్ పేరును పోలిన వారున్నారు. ఏది ఏమైనా నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగిందనే చెప్పాలి. ఎక్కడా ఎటువంటి ఆవాంఛ నీయ సంఘటనలూ చోటు చేసుకో లేదు. ఉపసంహరణలు కూడా మొదలవడంతో స్వతం త్రులు ఎంత మందిని పోటీ నుంచి తప్పిస్తారన్నది చూడాల్సి ఉంది. రాజకీయ వాతావర ణం ఇలాగుంటే ఎండ వేడిమి మాత్రం ఉమ్మడి జిల్లాలో దంచేస్తోంది. సగటున 43 డిగ్రీల కంటే ఎక్కువగా ఉష్ణోగ్రత లు నమోదవుతున్నాయి. వీటికి తోడు వడగాల్పులు కూడా ఉండటంతో జనం బయటకు రావాలంటే భయపడిపోయే పరిస్థితులున్నాయి. వాతావరణ శాఖ అధికారులు కూడా పగటి పూట బయట తిరిగేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకో వాలని సూచనలు సైతం చేస్తున్నారు. బయటకు వెళ్లాల్సి వచ్చినా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

టిడిపి రెబల్ అభ్యర్థిగా బరిలో ఉంటా

ఓట్ల కోసం జోలె పట్టి ప్రజల వద్దకు వెళ్తా : సునీల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరన్న

ప్రజాశక్తి-మడకశిర

మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానానికి టిడిపి రెబల్ అభ్యర్థిగా బరిలో ఉంటానని డాక్టర్ సునీల్‌కుమార్ స్పష్టం చేశారు. తనకు జరిగిన అన్యాయాన్ని నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తూ జోలె పట్టి ఓట్ల కోసం ప్రజల వద్దకు భిక్షాటనకు వెళ్తానని సునీల్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని పెనుకొండ రోడ్డులో ఉన్న టిడిపి కార్యాలయం లో శనివారం ఆయన మాజీ ఎమ్మెల్యే ఈరన్నతో కలిసి 'ఆత్మ గౌరవం' నినాదంతో సమావేశం నిర్వహించారు. సునీల్‌కు మార్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేయని కుట్రలు లేవని, ఆయన చెప్పు చేతల్లో ఉండే వ్యక్తి ఎమ్మెల్యే కావాలని కోరుకోవడం ఆయన మూర్ఖత్వం అన్నారు. దళితులు అన్ని రంగాల్లో ముందున్నారని, గుండుమలకు సరైన గుణపాఠం చెప్పే రోజులు సమీపంలోనే ఉన్నాయ న్నారు. వలస పక్షులకు ఓటుతో సరైన సమాధానం చెప్పాలని కోరారు. నేను గెలిస్తే గుండుమల ఆటలు సాగవని తెలుసు కొని మొదట్లో ఎవరినైతే వద్దన్నాడో తిరిగి అతడిని తీసుకొ చ్చారని మండిపడ్డారు. స్వార్థం కోసం టిడిపిని గుండుమల వద్ద తాకట్టు పెట్టిన ఎంపి అభ్యర్థి బికె పార్థసారధికి తగిన గుణపాఠం చెప్పడానికి మడకశిర ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్వతంత్ర ఎంపి అభ్యర్థి కెవన్ పల్లి సురేష్ తెలిపారు. టిడిపి వర్గాలుగా విడిపోవడానికి ప్రధాన కారణం పార్థసారధి అన్నారు. దళితులు, వక్కలిగులు మడకశిర ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి ఓటుతో సమాధానం చెబుతారన్నారు. సమావేశంలో డిహెచ్‌పిఎస్ హనుమంతు, హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ, పాండురంగప్ప, రవిభూషణ్, హనుమంత గౌడ్, మంజులగౌడ్, మాజీ ఎంపీపీలు ఆదినారాయణ, బొజ్జప్ప,అశ్వత్థరామప్ప, రవిభూషణ్, రామకృష్ణ, మాజీ సర్పంచి మాధవరాజు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ ఓబులేశప్ప, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ప్రకాష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సునీల్ కుమార్

పార్లమెంట్ బరిలో 15 మంది...

పుట్టపర్తి అర్బన్ : హిందూపురం పార్లమెంటు స్థానానికి 24 మంది నామినేషన్లు వేయగా పరిశీలనలో 15 మంది ఆమోదం పొందినట్లు కలెక్టరేట్ నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలు.. జె.శాంతమ్మ-వైసిపి, బికె.పార్థసారధి-టిడిపి, బిఎ.శ్యామద్ షాహిన్-ఇండియన్ కాంగ్రెస్, ఆర్ఎస్.భాగ్య-బహుజన సమాజ్ పార్టీ, అశోక్-సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియ (కమ్యూనిస్టు), ఎ.శ్రీనివాసులు-రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ, ధనుంజయ బూదిలి-నేషనల్ నవ క్రాంతి, డి.కుళ్లాయప్ప, ఎస్.రఘునాథరెడ్డి, ఎస్.గంగాధర్, తాడిమర్రి సుధాకర్‌రెడ్డి, సురేష్, హనుమంతగౌడ్, ప్రతాప్‌రెడ్డి, మంజులగౌడ్ స్వతంత్ర అభ్యర్థులుగా ఉన్నారు.